# మహిళలకు రుతుచక్రం వరం

**సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజులారాజనర్సు**




మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు

సిద్దిపేట, అక్టోబర్ 2: సిద్దిపేట పట్టణ మహిళల ఆరోగ్యం కోసం గొప్పగా ఆలోచించే మంత్రి హరీశ్ రావు సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉండటం మహిళల అదృష్టం అని మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు అన్నారు. సోమవారం పట్టణంలోని సిద్దిపేట పట్టణ 2వ వార్డు కేసీఆర్ నగర్(డబుల్ బెడ్రూం గృహ సముదాయాలు)లో, 8, 12వ వార్డులకు మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, కౌన్సిలర్ నాయిని చంద్రం, డాక్టర్ శాంతి ప్రశాంత్‌నగర్ ఎన్జీవోస్ భవన్‌లో రుతుప్రేమ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఉచితంగా రుతుస్రావ కప్పులు, బట్ట ప్యాడ్లను పంపిణీ చేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి మహిళకు రుతుప్రేమపై అవగాహన ఉండాలన్నారు. మహిళలకు రుతుచక్రం దేవుడు ఇచ్చిన గొప్ప వరం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావు పేదల కోసం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మిం చి అందించారన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని సూచించారు. కౌన్సిలర్లు తమ వార్డుల్లో రుతుప్రేమ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. రుతుస్రావ కప్పుల వినియోగంపై మహిళలు ఎలాంటి అనుమానాలు, అపోహలకు గురికావద్దన్నారు. ఇండ్లలో వెలువడే చెత్తను తడి, పొడి, హానికరమైన చెత్తగా వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ప్యాడ్స్, డైపర్స్ లాంటివి ఆరుబయట వేయకూడదని, కాల్చివేయరాదని కోరారు. వాటన్నింటినీ మున్సిపల్ వాహనాలకు హానికరమైన చెత్తగా అందించాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన 600 మంది మహిళలకు రుతుస్రావ కప్పులు, బట్ట ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వరాల కవితాసురేశ్, తెలీజిరు రేఖాశ్రీనివాస్ యాదవ్, బింగి బాల్‌లక్ష్మీరాజేశం, బీసీ సంక్షేమ శాఖ అధికారి సరోజినీదేవి, డీపీవో దేవకీదేవి, పోలీసు కమిషనర్ శ్వేత సోదరి గీత, మెప్మా అధికారులు సాయికృష్ణ, రమ్య, అర్పీలు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, సిబ్బంది ఉన్నారు.

## అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి, అక్టోబర్ 2 : అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, రెడ్డిల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని గుండారంలో రెడ్డి సంఘం భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో గుండారం అభివృద్ధిలో ఆమడదూరంలో ఉండేదని, 2014లో ఎమ్మెల్యే అయ్యాక గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని తెలిపారు. కాళేశ్వర జలాలతో మండలం సస్యశామలంగా మారిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే పాడిన పాటలు, కళాకారుల ఆటపాటలు ఆలరించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు డప్పు, ఒగ్గు కళాకారుల విన్యాసల మధ్య స్వాగతం పలికారు. రెడ్డి సంఘ భవాన్ని సకాలంలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చిన అధ్యక్షుడు రామాలింగారెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. ఎంపీపీ లింగాల నిర్మల, జడ్పీటీసీ కనగండ్ల కవిత, సర్పంచ్ లావణ్య, ఎంపీటీసీ లత, రెడ్డి సంఘ అధ్యక్షుడు బొమ్మకంటి రామలింగారెడ్డి, డైరెక్టర్లు జీవన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, కొండారెడ్డి, ఆంజనేయులురెడ్డి, నరేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సిద్దిపేట, అక్టోబర్ 2: కరీంనగర్‌లో రెండు రోజులుగా జరిగిన జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో జిల్లా క్రీడాకారులు సత్తాచాటి పతకాలు సాధించడంపై అథ్లెటిక్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు గ్యాదర్ పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కర్రోల్ల వెంకటస్వామి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. అండర్ 20 విభాగంలో తుల్జారాం ట్రిపుల్ జంప్‌లో సిల్వర్ మెడల్, 400మీటర్ల హర్డిల్స్ విభాగంలో కాంస్యం, అభిషేక్ 10,000 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్, సంతోశ్ డెక్లథాన్‌లో కాంస్యం సాధించారు. 4×400 మీటర్ రిలే పరుగు పందెంలో అభిషేక్, తుల్జారాం, సాయి, నితిన్‌తో కూడిన రిలే జట్టుకు కాంస్యం లభించింది. హై జంప్‌లో ఇంద్రాణి (ఎంజేపీ వర్గల్) సిల్వర్ మెడల్, షేక్ మహబూబ్ (ఫారెస్ట్ కాలేజీ, ములుగు) షార్ట్‌పుట్, డిస్కస్ త్రో రెండు విభాగాల్లో రెండు వెండి పతకాలు సాధించారు. అండర్– 14 విభాగంలో హై జంప్‌లో సాత్విక్ గౌడ్ (హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్) కాంస్యం, కల్పన(టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, మిట్టపల్లి) వెండి పతకం సాధించింది. అండర్–16 హై జంప్‌లో ఉదయ్‌కిరణ్ (టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, చేర్యాల ) కాంస్యం సాధించారు. వీరిని జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పన్యల రామేశ్వర్ రెడ్డి, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు బండారుపల్లి శ్రీనివాసులు, కామిరెడ్డి రవీందర్ రెడ్డి, ఏర్వా అశోక్, ఉప్పలయ్య, ప్రభాకర్, కృష్ణకుమార్, నిశాంక్ గౌడ్ అభినందించారు.

## యోగా టీచర్లను నియమించాలి

సిద్దిపేట, అక్టోబర్ 2: తెలంగాణ ఆయుష్ వెల్‌నెస్ కేంద్రాల్లో యోగా టీచర్లను మాత్రమే నియమించాలని కోరుతూ తెలంగాణ యోగా ఆర్గనైజేషన్స్ జేఏసీ కన్వీనర్ నందనం కృపాకర్ ఆధ్వర్యంలో సోమవారం మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేశారు. క్వాలిఫైడ్ యోగా టీచర్స్ అన్ని జిల్లాల్లో అందుబాటులో ఉన్నారని యోగా జేఏసీ నాయకులు నందనం కృపాకర్, బ్రిజ్ భూషణ్, సత్యారెడ్డి, రవికుమార్, రజిత తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో యోగా శిక్షకులు తోట సతీశ్, కొమురవెల్లి అంజయ్య, తోట అశోక్, శివ, శ్రీనివాస్, దందే ప్రభుదాస్ పాల్గొన్నారు.

## స్పౌజ్ టీచర్ల బదిలీలు చేపట్టాలి

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 2: ఉపాధ్యాయ దంపతుల బదిలీలను వెంటనే చేపట్టాలని సిద్దిపేట జిల్లా బాధ్యులు కృష్ణ, బాలస్వామి, మహేశ్, ప్రవీణ్, నాగరాజు కోరారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర స్పౌజ్ ఫోరమ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తలపెట్టిన మౌనదీక్షకు సోమవారం జిల్లా కేంద్రం సిద్దిపేట నుంచి పెద్దసంఖ్యలో స్పౌజ్ ఉపాధ్యాయ దంపతులు తరలివెళ్లారు.ఉపాధ్యాయ దంపతుల బదిలీలను త్వరగా చేపట్టాలని కోరారు.

# కదం తొక్కిన జర్నలిస్టులు

***డిమాండ్ల సాధనకు సిద్దిపేటలో ర్యాలీ***



గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 2: దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై, పత్రిక, మీడియా సంస్థలపై జరుగుతున్న దాడులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సిద్దిపేట జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఇండియన్ జర్నలిస్టు యూనియన్ 'సేవ్ జర్నలిజం' పేరుతో దేశవాప్తంగా గాంధీ జయంతి రోజున నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సిద్దిపేటలో జర్నలిస్టులు ప్రెస్‌క్లబ్ నుంచి మున్సిపల్ కార్యాలయం మీదుగా గాంధీ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గాంధీ విగ్రహం ఎదుట బైఠాయించి ధర్నా చేసి మహాత్ముడికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు రంగాచారి మాట్లాడుతూ.. పలు రాష్ట్రాల్లో జర్నలిస్టులపై భౌతిక దాడులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళనలో భాగంగా ఐజేయూ మూడు ప్రధాన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచిందని చెప్పారు. జాతీయస్థాయిలో మీడియా రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, జాతీయస్థాయిలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ కార్డులు ఉన్న జర్నలిస్టులకు రాయితీపై రైల్వే పాస్‌లను అందించాలని కోరారు. జర్నలిస్టుల నిరసన ర్యాలీకి మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు మద్దతు తెలిపారు. ర్యాలీలో ఐజేయూ జిల్లా ప్రధానకార్యదర్శి అరుణ్‌కుమార్, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కూతురు రాజిరెడ్డి, జర్నలిస్టు నాయకులు పెద్ది సుభాష్, రఘునందన్, నెల్లుట్ల రమణారావు, కత్తుల శ్రీనివాస్‌రెడ్డి, యాదవరెడ్డి, ఆకుల పాండు, ఫయాజ్ హఫీజ్, సంజీవరెడ్డి, మైసారెడ్డి, మజ్జు, రంగాధాంపల్లి శ్రీను, సాజిద్, సతీశ్, పరమేశ్వర్, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, ఐతా శ్రీను, రామకృష్ణ, స్వామి, మురళీకృష్ణ, గిరి, వెంకట్, ఇంద్రశేఖర్, రాము, సాయి, వంశీ, దయానంద్ తదితరులు ఉన్నారు.

# మహాత్ముడి మార్గం అనుసరణీయం

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 2: శాంతియుత మార్గంలో ఎంతటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని, తన జీవన విధానంతో నిరూపించిన మహనీయుడు, జాతిపిత మహాత్మాగాంధీ అని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్ముడి బోధనలు ఆచరణీయం అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.



సిద్దిపేట టౌన్: ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు




## ఘన నివాళి

నారాయణరావుపేట, అక్టోబర్ 2: మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్ముడి ఆదర్శాలను ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలకృష్ణ, ఎంపీడీఓ మురళీధర్ శర్మ, వైస్ ఎంపీపీ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



నారాయణరావుపేట: నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

## చెరువుల్లో చేప పిల్లలు విడుదల

సిద్దిపేటరూరల్, అక్టోబర్ 2: మత్స్యకారుల జీవనోపాధి కోసం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సహకారంతో సిద్దిపేట రూరల్ మండలంలోని చెరువుల్లో చేప పిల్లలు వేస్తున్నట్లు జడ్పీటీసీ శ్రీహరి గౌడ్ అన్నారు. సోమవారం చిన్నగుండవెల్లి, తోర్నాల చెరువుల్లోకి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ మత్స్యకారులకు ఏడాది పొడవునా ఉపాధి లభించాలనే ఉద్దేశంతో ఏటా చేప పిల్లలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తోర్నాల పరిధిలోని పెద్ద చెరువు, నాగం చెరువు, కుడిగుంట కట్ట, ఎంచాన్ చెరువు, చిట్టాయి కుంటల్లో 60 వేల చేప పిల్లలను వైస్ ఎంపీపీ యాదగిరి ఆధ్వర్యంలో వదిలారు. కార్యక్రమంలో తోర్నాల ముదిరాజ్ సంఘం సొసైటీ అధ్యక్షుడు మాసుల ఎల్లం, కనకట్ల చంద్రం, కోశాధికారి గడ్డం నర్సింలు, సంఘం సభ్యులు అంజయ్య, మారుతి, మల్లేశం, మండల మల్లేశం, ఎదుల్ల దుర్గయ్య, గడ్డం రాజు, చింతకింది స్వామి, సర్పంచ్ ఎల దేవయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



చిన్నగుండవెల్లిలో చేప పిల్లలు వదులుతున్న జడ్పీటీసీ శ్రీహరిగౌడ్